చిరంజీవి హుందాతనం పవన్‌కు లేదు

డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ యడ్ల తాతాజీ

ప్రజాశక్తి - పాలకొల్లు

చిరంజీవి హుందాతనం పవన్ కళ్యాణ్‌కు లేదని డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ యడ్ల తాతాజీ అన్నారు. పవన్ కళ్యాణ్ వాలంటీర్ వ్యవస్థపై విమర్శలు చేయడాన్ని తాతాజీ ఖండించారు. అనంతరం ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో ప్రస్తుతం మహిళల మిస్సింగ్ కేసులు వేలల్లో ఉన్నాయని, వాలంటీర్లు అక్కడ లేకపోయిన ఎందుకు కేసులు ఉన్నట్లు అని ప్రశ్నించారు. ఎన్‌టిఆర్, చిరంజీవి వంటి హీరోలు రాజకీయాల్లో హుందాగా మాట్లాడేవారని తెలిపారు. అనంతరం వాలంటీర్లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు ఇన్‌ఛార్జి యడ్ల దానాల కొండల రావు, డ్వాక్రా సిఆర్‌పి పోతుల సూర్యకుమారి, చెన్ను విజయ్, గంటా నరేష్, పెచ్చేటి కృష్ణాజీ పాల్గొన్నారు.

అరాచక పాలనకు చరమగీతం పాడాలి

జనసేనతోనే అభివృద్ధి సాధ్యం - తాడేపల్లిగూడెం సభలో పవన్ కళ్యాణ్

పవన్ అభివాదం

ప్రజాశక్తి - ఉంగుటూరు, తాడేపల్లిగూడెం

రాష్ట్రంలో అరాచక పాలనకు చరమగీతం పాడాలన్నా, రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగాలన్నా జనసేనను గెలిపించాలని ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కోరారు. తాడేపల్లిగూడెం హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద బుధవారం రాత్రి నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. మద్యపాన నిషేధమంటూ అధికారంలోకి వచ్చిన జగన్ లక్ష కోట్లు పోగేయడాన్ని ప్రతిఒక్కరూ ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులు, భవన నిర్మాణ కార్మికులు, శ్రామికులు, అన్నదాతల సమస్యలపై మాట్లాడితే వైసిపి నేతలతో తమపై దుష్ప్రచారం చేయడంతో సిఎం జగన్‌పై గౌరవం పోయిందని, అందుకే ఏకవచనంతో సంబోధిస్తున్నానని చెప్పారు. అడ్డగోలుగా మైనింగ్, ఇసుక మాఫియాలతో సంపాదించిన జగన్‌కు ఈ రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదన్నారు. వాలంటీర్ల ద్వారా ఇంటింటా సేకరించిన ప్రజల డేటా మొత్తం హైదరాబాదులో నానక్‌రామ్‌గూడాలో ఎందుకు దాస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో పలుచోట్ల మహిళలపై అత్యాచారాలు జరగడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో జనసేన తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొలిశెట్టి శ్రీనివాసు పాల్గొన్నారు.

అలంపురం నుంచి ర్యాలీ

పెంటపాడు మండలం అలంపురంలోని జయ గార్డెన్స్ నుంచి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బుధవారం సాయంత్రం ర్యాలీ నిర్వహించారు. ప్రత్తిపాడు హైవే మీదుగా జువ్వలపాలెం, పోలీస్ ఐల్యాండ్, తాలూకాఫీస్ సెంటర్ మీదుగా హౌసింగ్ బోర్డు సెంటర్‌కు చేరుకున్నారు. జువ్వలపాలెం వద్ద అభిమానులు క్రేన్ సాయంతో పవన్‌కు గజమాల వేశారు.

గజమాలతో పవన్‌కు స్వాగతం

అడ్మిషన్లు లేని ప్రయివేటు విద్యాసంస్థల గుర్తింపు రద్దుకు

ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - భీమవరం

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

అడ్మిషన్లు లేని ప్రయివేటు జూనియర్ కళాశాలలు, పాఠశాలల గుర్తింపు రద్దుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గెర్ సర్వే - స్థూల నమోదు నిష్పత్తిపై సంబంధిత విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. విద్యార్థులు ప్రయివేటు పాఠశాలలో చేరిన నాడే అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. కొన్ని పాఠశాలల్లో మొత్తం ఫీజు చెల్లించే వరకూ వేచి ఉండాల్సి వస్తోందనే విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. ఇటువంటి ధోరణి సరికాదన్నారు. స్కూల్ డ్రాప్ ఔట్స్ ఎట్టి పరిస్థితుల్లో ఉండకూడదని ఆదేశించారు. 18 ఏళ్లలోపు బాలలు కచ్చితంగా చదువుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మొత్తం 2,56,739 మంది బాలలను సర్వే చేయగా 10,825 మంది పిల్లలు బడిబయట ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. వీరు ఏ జిల్లాలో, ఏ ప్రాంతంలో, ఏ రాష్ట్రంలోనైనా చదువుకుంటున్నారా లేక జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో చదువుకుంటున్నారా లేక ఏదైనా పనిలో ఉన్నారా అనే విషయమై క్షేత్రస్థాయిలో విచారించడం జరుగుతుందన్నారు. పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలల యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జగనన్న విద్యా కానుక. ఇకెవైసి నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. నాడు-నేడు పనులను విధిగా తనిఖీచేసి లోపాలుంటే నివేదికను సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో డిఇఒ ఆర్.వెంకటరమణ, ఎస్ఎస్ఎ ఎపిఒ పి.శ్యాంసుందర్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆర్ఐఒ కె.చంద్రశేఖర్‌బాబు, ఉండి ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ వి.శ్రీనివాసరాజు, అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని ధర్నా

ప్రజాశక్తి - పెంటపాడు

పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని సిపిఎం మండల కార్యదర్శి చిర్ల పుల్లారెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, నాయకులు బంకురు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యాన తాడేపల్లిగూడెంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించి ఎఇ అడపా వెంకటేశ్వరరావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 2014లో మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్ర పరిధిలో ఉండాల్సిన విద్యుత్ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం 2020లో విద్యుత్ సవరణ బిల్లును తీసుకొచ్చి రాష్ట్ర అధికారాలను కేంద్రం గుప్పెట్లో పెట్టుకుందని తెలిపారు. ఈ విధానాల వల్ల కరెంట్ ఛార్జీలు విపరీతంగా పెరుగుతున్నాయని తెలిపారు. సర్దుబాటు ఛార్జీలు, అదనపు ఛార్జీలు, కరెంటు సుంకాలు, ట్రూఅప్ ఛార్జీల పేరుతో ఒక యూనిట్‌కు అదనంగా 80 పైసలు పెంచుతున్నారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికీ ఎనిమిది సార్లు కరెంటు ఛార్జీలు పెంచిందన్నారు. తక్షణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన కరెంటు ఛార్జీలు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సత్తి కోదండరామిరెడ్డి కరక వెంకట్రావు, వర్రీ జోగి, దత్తు రాము, ఆదిరెడ్డి రాజేష్ మీసాల శ్రీను, తెర్లి రాజేష్, గేదాపు శంకర్ పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ వద్ద ధర్నా చేస్తున్న సిపిఎం నేతలు

ఎన్నికల సామగ్రి భద్రతకు ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - భీమవరం

ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సామగ్రిని భద్రపర్చేందుకు అన్ని ఏర్పాట్లూ చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక రిలయన్స్ పెట్రోలు బంకు ఏదురుగా ఉన్న సిడబ్ల్యూసి గోడౌన్లను జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టరు ప్రశాంతి పరిశీలించారు. గోడౌన్లో విద్యుత్ సౌకర్యం, పైకప్పు, షట్టర్ల భద్రత, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. సిడబ్ల్యూసి గోడౌన్ల విస్తీర్ణం, ఎన్ని గదులున్నాయనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇవిఎంలు, వివి ప్యాడ్స్, ఇతర ఎన్నికల సామగ్రిని భద్రపర్చేందుకు ఏర్పాట్లు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్‌డిఒ దాసి రాజు, జిల్లా అగ్నిమాపక అధికారి బి.శ్రీనివాసరావు, తహశీల్దారు వై.రవికుమార్ పాల్గొన్నారు.

ఖరీఫ్‌కు వర్షాభావం!

ఊపందుకోని వరినాట్లు

ఆగస్టు మొదటివారం వరకూ నాట్లు

ప్రజాశక్తి - కాళ్ల

ఖరీఫ్ సీజన్‌కు ఆదిలోనే వర్షాభావం వెంటాడుతోంది. జూన్ ఒకటో తేదీన కాలువలకు నీరు వదిలారు. అయినప్పటికీ వర్షాలు అవసరమైన మేరకు కురవకపోవడంతో నారుమడులు వేయడం ఆలస్యమైంది. మండలంలో 4,316 ఎకరాల్లో సార్వాసాగు చేపట్టనున్నారు. మండలంలో వేంపాడు, కోపల్లె, పెదఅమిరం, జక్కరం, బొండాడ, బొండాడపేట, ఎల్ఎన్.పురం, సీసలి, కోమటిగుంట, కోలనపల్లి, కాళ్ల, కాళ్లకూరు, దొడ్డనపూడి, జువ్వలపాలెం, ఏలూరుపాడు గ్రామాల్లో ఖరీఫ్ సాగవుతోంది. ఈ వేసవిలో పంట, మురుగు కాలువలు అభివృద్ధి చేయలేదు. పెదఅమిరం, ఏలూరుపాడు గ్రామాల్లో నారుమడులు వేయడం ఆలస్యమైంది. నిన్నటి వరకూ నారుమడులు వేస్తూనే ఉన్నారు.

రెండోసారి నారుమడులు..

మండలంలో 195 ఎకరాల్లో నారుమడులు వేశారు. జక్కరంలో రెండెకరాల్లో వరినాట్లు వేశారు. కాళ్లలో వెదజల్లే విధానంలో మూడెకరాల్లో చేపట్టారు. కాళ్లలో 10 ఎకరాల్లో నారుమడి వేసినా ఎండల వల్ల మొలక శాతం సరిగ్గా రాలేదు. దీంతో రెండోసారి నారుమడులు వేశారు. మండలంలో పలు గ్రామాల్లో రెండో దఫా నారుమడులు వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

జక్కరంలో వేసిన నాట్లు

ఆగస్టు మొదటి వారం వరకూ నాట్లు..

ఈ సీజన్‌లో నాట్లు బాగా ఆలస్యమయ్యే పరిస్థితి ఉంది. జులై రెండోవారం వచ్చినప్పటికీ ఊపందుకోలేదు. ఈ నెలాఖరు నాటికి నాట్ల ప్రక్రియ పూర్తిచేయాలని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితిని పరిశీలిస్తే ఆగస్టు మొదటి వారం వరకూ నాట్లు పడే పరిస్థితి కనిపిస్తుంది. ఏదేమైనా సార్వా సాగుకు ఆదిలోనే వర్షాభావ పరిస్థితులు ఇబ్బందికరంగా పరిణమించాయని చెప్పొచ్చు.

నిబంధనల ప్రకారమే టిడిఆర్ బాండ్ల జారీ : కమిషనర్

తాడేపల్లిగూడెం: తాడేపల్లిగూడెం పురపాలక సంఘంలో నిబంధనల ప్రకారమే టిడిఆర్ బాండ్లు జారీ చేశామని, ఇందులో ఎటువంటి గోల్‌మాల్ జరగలేదని మున్సిపల్ కమిషనర్ అనపర్తి శామ్యూల్ తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఛాంబర్లో బుధవారం టిపిఒకె హరిప్రసాద్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కలిసి భీమవరం రోడ్డులోని తొమ్మిది టిడిఆర్ బాండ్లు జారీ చేసి పురపాలక సంఘానికి అప్పగించిన స్థలాలను పరిశీలించినట్లు తెలిపారు. ఈ బాండ్ల జారీలో అవలంబించిన విధానాన్ని పరిశీలించానని కమిషనర్ పేర్కొన్నారు. భీమవరం రోడ్డు మాస్టర్ ప్లాన్‌లో వంద అడుగులుగా 1988లో డిటిసిపి అప్రూవల్ పొందిందన్నారు. ప్రస్తుతం ఈ రోడ్డు 80 అడుగులు ఉందన్నారు. మిగిలిన 20 అడుగుల విస్తరణకు ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. తాడేపల్లిగూడెం రోజురోజుకూ అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా రోడ్డు విస్తరణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కారణంగా భీమవరం రోడ్లో స్వచ్ఛందంగా ముందుకొచ్చిన వారికి టిడిఆర్ బాండ్లు ఇచ్చినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 9 టిడిఆర్ బాండ్లు జారీచేసి వారి స్థలాన్ని సబ్ రిజిస్టర్ ద్వారా పురపాలక సంఘానికి రిజిస్టర్ చేసి ఇచ్చామన్నారు. వాటిని పరిశీలించగా 5 పూర్తిగా ఖాళీ స్థలాలుగా ఉన్నాయని, వారు అప్పగించిన స్థలానికి మార్కింగ్ చేసి నోటీసులు ఇచ్చామని తెలిపారు. టౌన్ ప్లానింగ్ సిబ్బందిని నోటీసు బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు కమిషనర్ తెలియజేశారు. మిగిలిన నాలుగులో రెండు ప్లాన్లు అనుమతి పొంది మున్సిపల్ స్థలం వదిలి భవన నిర్మాణం చేస్తున్నారన్నారు. మిగిలిన ఒక దానిలో నిరుపయోగంగా ఉన్న థియేటర్ ప్రహరీ గోడ ఉందన్నారు. సంబంధిత యజమానిని సంప్రదించగా ఆ ప్రహరీ గోడను 15 రోజులు వ్యవధిలో తొలగిస్తామని లిఖితపూర్వకంగా తమకు తెలియజేశారన్నారు. దీంతో పురపాలక సిబ్బంది ఆ గోడకు పెగ్ మార్కింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విషయాలు గమనించాలని టిడిఆర్ బాండ్లు జారీలో గోల్మాల్ జర గలేదని, నిబంధనల ప్రకారం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ అనపర్తి శామ్యూల్ వివరించారు.

మూడోరోజుకు విద్యార్థి సంగ్రామ సైకిల్ యాత్ర

ప్రజాశక్తి - పెనుమంట్ర

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యార్థి సంగ్రామ సైకిల్ యాత్ర మూడో రోజు బుధవారం ఉదయం పెనుగొండలో ప్రారంభమైంది. మార్టేరు మీదుగా ఆలమూరు, పెనుమంట్ర చేరుకుంది. అనంతరం పెనుమంట్ర హైస్కూల్లో సభ నిర్వహించారు. సాయంత్రానికి యాత్ర అత్తిలి చేరుకుంది. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కార్యదర్శులు పి.వాసు, డి.పెద్దిరాజు ఈ బృందానికి నాయకత్వం వహించారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కె.విజయ్‌కుమార్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కె.పద్మా నేతృత్వంలో సైకిల్ యాత్రకు ఘన స్వాగతం పలికారు. అనంతరం యాత్ర బృందం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌ను సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు టి.ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలలో మరుగుదొడ్లు లేకపోవడం దుర్మార్గమన్నారు. స్వచ్ఛభారత్ అని ప్రచారం చేసే ప్రభుత్వం విద్యార్థులకు కనీసం మరుగుదొడ్లు నిర్మించలేక పోతోందని విమర్శించారు. దీనివల్ల విద్యార్థులు వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని, విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే మరుగుదొడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ సభ్యుడు సాగర్ మాట్లాడుతూ పెనుమంట్ర హైస్కూల్లోనే జూనియర్ కాలేజీ మార్చారు గానీ వారికి లెక్చరర్ నియమించడం లేదని ఫలితంగా నాణ్యమైన చదువు విద్యార్థులకు ఎలా అందిస్తుందని ప్రశ్నించారు. జూనియర్ కాలేజీల్లో ఖాళీగా ఉన్న కొత్త పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కె.ఈశ్వర్, నాని, సూరజ్, సాయి పాల్గొన్నారు.

పెనుగొండ : మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నేతలు

పెనుగొండ : ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి.వాసు తెలిపారు. ఎస్ఎఫ్ఐ సంగ్రామ సైకిల్ యాత్ర మూడోరోజు బుధవారం పెనుగొండ జెడ్‌పిహెచ్ స్కూల్ నుంచి ప్రారంభమై ఎస్‌వికెపి అండ్ కెఎస్.రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సభలో వాసు మాట్లాడారు. జిఒ 77 రద్దు చేయాలని, పీజీ విద్యార్థులకు విద్యా దీవెన అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని లేకపోతే, తాడేపల్లిలోని సిఎం ఇంటిని ముట్టడిస్తామన్నారు. హాస్టల్ విద్యార్థులకు కాస్మెటిక్ ఛార్జీలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

పెనుమంట్ర: మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు ప్రసాద్

సార్వాకు పూర్తిస్థాయిలో సాగునీరివ్వాలి

రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతకాయల బాబూరావు

ప్రజాశక్తి - గణపవరం

సార్వాకు పూర్తిస్థాయిలో సాగునీరందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతకాయల బాబూరావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పిప్పర ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన మండల ముఖ్య కార్యకర్త సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశానికి మెంటే సూర్యారావు అధ్యక్షత వహించారు. అనంతరం బాబూరావు మాట్లాడుతూ సార్వా సాగు ప్రారంభలోనే ఆకుముడులకు నీరందడం లేదన్నారు. ఈ విషయం ఇరిగేషన్ అధికారులతో సంప్రదిస్తే గోదావరిలో నీరు తగినంతగా లేకపోవడం వల్ల పూర్తిస్థాయిలో ఇవ్వలేకపోతున్నామని చెప్పారని, ఇది దారుణమని తెలిపారు. ప్రతి ఎకరాకూ పూర్తిస్థాయిలో నీరు అందిస్తామని చెప్పిన ప్రభుత్వం సార్వా సాగుకు అందించకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని తెలిపారు. వెంటనే రైతులకు సార్వసాగుకు పూర్తి స్థాయిలో సాగునీరు అందించాలని కోరారు. గణపవరం, వాకపల్లి, కాశిపాడు గ్రామాల రైతులు సార్వాసాగులో ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. సమావేశంలో రైతు సంఘం మండల కార్యదర్శి గుత్తుల శ్రీను, నాయకులు నండూరి శ్రీనివాసు, మండల అప్పన్న పాల్గొన్నారు.

నిస్వార్థ ప్రజా సేవకుడు సూర్యారావు

సంస్మరణ సభలో సిపిఎం నేతలు

ప్రజాశక్తి - ఆచంట

జీవితాంతం ఎర్రజెండాకు అండగా నిలిచిన కడలి సూర్యారావు ధన్యజీవి అని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం అన్నారు. సూర్యారావు సంస్మరణ సభ పండిత విల్లూరులో ఆయన నివాసం వద్ద సిపిఎం మండల కార్యదర్శి పిల్లి.ప్రసాద్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా బలరాం పాల్గొని మాట్లాడారు. సూర్యారావు సుదీర్ఘకాలం పాటు భారత కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిస్ట్ ఉద్యమానికి అంకితమై నిస్వార్థ ప్రజా సేవకునిగా పనిచేశారని తెలిపారు. స్థానిక, ప్రజా సమస్యలతోపాటు వ్యవసాయ కార్మికులు, రైతు, కౌలు రైతు సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని కొనియాడారు. అమర జీవులైన దిగుపాటి సాల్మన్‌రాజు, ఇది రామారావు, దిగుపాటి ప్రకాశరావు ఉద్యమ స్ఫూర్తితో పనిచేశారన్నారు. వయోభారంతో ఉన్నా సైకిల్‌పై గ్రామ గ్రామాన తిరుగుతూ పార్టీని అభివృద్ధి చేయడంలో ఆయన పాత్ర ఎంతో ఉందన్నారు. అటువంటి నేత సూర్యారావు ఆకస్మిక మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటన్నారు. సిపిఎం మాజీ ఎంఎల్ఎ దిగుపాటి రాజగోపాల్ మాట్లాడుతూ పండిత విల్లూరులో అగ్రవర్ణాల ఆధిపత్య పోరు ఎక్కువగా ఉండేదని అయినా అలుపెరగని పోరాటంతో అత్యంత నిజాయతీపరుడుగా సూర్యారావు పనిచేసి అందరి మన్ననలూ పొందారని తెలిపారు. ఆయన ఆశయ స్ఫూర్తితో గ్రామంలోని యువతీ యువకులు ప్రజా ఉద్యమంలో భాగస్వాములు కావాలన్నారు. మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ కమ్యూనిస్టు భావాలతో సూర్యారావు ప్రజా సమస్యలను తన వద్దకు తీసుకొచ్చి పరిష్కారానికి కృషి చేశారన్నారు. ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. పార్టీ ఉద్యమానికి అంకితమై నిస్వార్థ ప్రజా సేవకునిగా పనిచేస్తూ ఆకస్మిక మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆకుల హరేరామ్, సిపిఐ ఆచంట ఏరియా కార్యదర్శి శలా పూర్ణచంద్ర జోషి, పోడూరు వైసిపి నాయకులు గుంటూరి పెద్దిరాజు, సర్పంచి ఇళ్ల లక్ష్మీచంద్రిక, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు కేతా పద్మ, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బి.విజయకుమార్, పెనుమంట్ర మండల కార్యదర్శి సుబ్బరాజు, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు షేక్‌వలీ, సిఐటియు మండల కార్యదర్శి వద్దిపర్తి అంజిబాబు, బొంతు శ్రీను, తోటపల్లి సత్యనారాయణ, బొర్రా ధర్మారావు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం

స్టేషన్ అధికారి ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నేతలు

తణుకు రైల్వేస్టేషన్లో లిఫ్ట్ ఏర్పాటు చేయాలి

సిపిఎం ఆధ్వర్యాన నిరసన

ప్రజాశక్తి - తణుకు రూరల్

తణుకు రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం వెంటనే లిఫ్ట్ సౌకర్యం ఏర్పాటు చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి పివి.ప్రతాప్ రైల్వే అధికారులను డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక రైల్వేస్టేషన్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం ప్రయాణికుల సమస్యలపై స్టేషన్ అధికారి ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పివి.ప్రతాప్ మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం వెంటనే లిఫ్ట్ పెట్టాలని, ఎసి ధరలు తగ్గించినట్టుగా స్లీపర్, జనరల్ తరగతుల ధరలు తగ్గించాలని, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో జనరల్ బోగీలు పెంచాలని, కరోనాకు ముందున్న పాసింజర్ రైళ్లను కొనసాగించాలని డిమాండ్ చేశారు. రైల్వేలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో అధికారులు విఫలమవుతున్నారన్నారు. ఎక్స్‌ప్రెస్ రైళ్లలో జనరల్ బోగీలు పెంచాలన్నారు. తణుకు స్టేషన్‌లో లిఫ్ట్ లేకపోవడం వల్ల ప్రయాణికులు ట్రాక్ పైనుంచి వెళ్లి ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. రైల్వేలో మరింత భద్రత, రక్షణ కలిగిన వ్యవస్థగా ప్రజలకు గట్టి విశ్వాసం ప్రభుత్వం కల్పించే విధంగా అధికారుల కృషి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గారా రంగారావు, అడ్డగర్ల అజయకుమారి, వి.వెంకటేశ్వరరావు, పిడి.మూర్తి, కె.వీర్రాజు, కృష్ణవంశీ పాల్గొన్నారు.

పిఎంపి డాక్టర్ ఇంటికి రూ.18,769 విద్యుత్ బిల్లు

ప్రజాశక్తి - గణపవరం

మండలంలో ముప్పర్తిపాడు గ్రామానికి చెందిన పిఎంపి డాక్టర్ వీరసత్యనారాయణకు జులై నెల విద్యుత్ బిల్లు రూ.18,769 రావడంతో ఆయన షాక్‌కు గురయ్యాడు. ప్రతినెలా విద్యుత్ బిల్లు రూ.500 మించి వచ్చేది కాదని చెప్పారు. తన ఇంటికి ఎసి కూడా లేదని తెలిపారు. రూ.18 వేలకు పైగా విద్యుత్ బిలుల రావటంపై ఆయన ఆందోళనకు గురైనట్లు చెప్పారు. బిల్లు సరి చేయాలని అధికారుల వద్దకు వెళ్లగా వారు అందుబాటులో లేరని చెప్పారు. అధికారులు స్పందించాలని కోరుతున్నాడు.


విద్యుత్ బిల్లు

గేర్ సర్వేను నూరు శాతం పూర్తిచేయాలి

ప్రజాశక్తి - భీమవరం

నూరు శాతం గేర్ సర్వే నెంబర్ పూర్తి చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. బలుసుమూడి, చినఅమిరం సచివాలయాలలను బుధవారం ఆమె సందర్శించి గేర్ సర్వేకు సంబంధించిన రికార్డులను, కంప్యూటరైజ్డ్ డేటాను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. గేర్ సర్వేను నూరుశాతం పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వేలో గుర్తించిన 18 ఏళ్ల లోపు బాలలు తప్పనిసరిగా ఎన్ రోల్ అయ్యేలా చూడాలని ఆదేశించారు. కలెక్టర్‌తో పాటు జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకటరమణ, ఎస్ఎస్ఎ ఎపిఒ పి శ్యాంసుందర్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఉన్నారు.

ఐటిఐలో రెండో విడత అడ్మిషన్లు

ప్రజాశక్తి - ఆచంట

ఆచంటలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటిఐ)లో 2023-2024 విద్యా సంవత్సరానికి రెండో విడత కౌన్సెలింగ్‌కు ఆన్‌లైన్ వెబ్‌సైట్ iti.ap. gov.in ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఇందుకూరి వెంకట సత్యనారాయణరాజు తెలిపారు. ప్రభుత్వ ఐటిఐ ఆచంటలో చేరేందుకు విద్యార్థులు ధ్రువపత్రాల నకళ్లను స్వయంగా కాలేజీకి ఈ నెల 31వ తేదీ సోమవారం సాయంత్రం ఐదు గంటల లోపు అందించాలని తెలిపారు. ఆగస్టు మూడో తేదీ గురువారం కౌన్సెలింగ్‌కు వచ్చే అభ్యర్థులు ఉదయం పది గంటలకు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకుని హాజరు కావాలని తెలిపారు. వివరాలకు 9490111002 సంప్రదించాలని కోరారు.

అర్హులందరికీ పథకాలు అందించాలి

ప్రజాశక్తి - పెనుమంట్ర

జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధిదారులందరికీ దరఖాస్తులను అందించేందుకు కృషి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ ఉద్యోగులకు ఎంపిడిఒ వి.పూర్ణబాబ్జి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో సత్యవరం, వెలగలవారిపాలెం, పొలమూరు 1,2, నత్తా రామేశ్వరం, మాముడూరు, పెనుమంట్ర 1,2, మల్లిపూడి, జుత్తిగ, సోమరాజు ఇల్లింద్రపర్రులకు చెందిన పంచాయతీ కార్యదర్శులతో, సచివాలయ ఉద్యోగులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్ణ బాబ్జి మాట్లాడుతూ అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని సూచించారు.

14న పాలకొల్లులో ఆక్వా రైతు సదస్సు

ప్రజాశక్తి - పాలకొల్లు

ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి ఈ నెల 14వ తేదీ శుక్రవారం ఉదయం పది గంటలకు పాలకొల్లు-ఆగర్రు రోడ్డులోని ఎస్ఎస్ఎస్ కల్యాణ మండపంలో ఆక్వా రైతు సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎఎంసి మాజీ ఛైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు చెప్పారు. ఆయన పాలకొల్లులో బుధవారం మీడియాతో మాట్లాడారు. ఆక్వా ఉత్పత్తుల ధరలు నియంత్రణ లేకపోవడం, హేచరీస్ వారు నాణ్యమైన రొయ్య పిల్ల అందించకపోవడం, రొయ్య కొనే ఎగుమతిదారులు రైతుల పట్ల విచక్షణ రహితంగా ఉండటం, మేతల రేట్లు నియంత్రణ లేకపోవడం వంటి సమస్యలపై చర్చించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎంపెడా సంస్థకు హేచరీస్, ఎక్స్ పోర్టర్స్‌పై నియంత్రణ ఉండడంలేదన్నారు. ప్రభుత్వం ఆక్వా రైతులకు ఇచ్చే విద్యుత్ రాయితీ జోన్‌ల పేరుతో ఎత్తివేయడం వల్ల రైతులు నష్టపోతున్నారన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - పెనుగొండ

మండలంలోని సిద్ధాంతం గ్రామంలో డ్రెయినేజీ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామంలో జరుగుతున్న డ్రెయినేజీ పనులను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒ ఏసుబాబు, ఎంపిటిసి సభ్యులు చిన్నం ఏడుకొండలు, సత్తిబాబు, చింతపల్లి ప్రసాద్, కేశవరపు గణపతి, పూరిల్ల శ్రీను, మాకా సామేలు పాల్గొన్నారు.

వారాహి యాత్ర జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - తణుకు

తణుకు నియోజవర్గంలో నిర్వహించనున్న వారాహి విజయ యాత్రను విజయవంతం చేయాలని జనసేన పార్టీ తణుకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి విడివాడ రామచంద్రరావు కోరారు. బుధవారం ఆయన నివాసంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 13వ తేదీన పవన్ కల్యాణ్ దువ్వ మీదుగా తణుకు చేరుకుంటారని తెలిపారు. అక్కడ ఘన స్వాగతం పలికి దువ్వ నుంచి తణుకు వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 13వ తేదీ రాత్రి స్థానిక కమ్మ కళ్యాణ మండపంలో పార్టీ క్రియాశీలక సభ్యులు వీర మహిళలతో సమావేశం అవుతారన్నారు. అదే రోజు రాత్రి స్థానిక చిట్టూరి హెరిటేజ్‌లో బస చేస్తారని తెలిపారు. 14వ తేదీన చిట్టూరి హెరిటేజ్‌లో ముఖ్య నాయకులు, ప్రముఖులతో సమావేశం అవుతారన్నారు. అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు పైడిపర్రు జంక్షన్ వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

'బిసిలకు ప్రాధాన్యతనిచ్చే పార్టీకే మద్దతు'

ప్రజాశక్తి - ఉండి

బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చి చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించే పార్టీకే వచ్చే ఎన్నికల్లో తమ మద్దతు ఉంటుందని ఆల్ ఇండియా బిసి ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు గూడూరు వెంకటేశ్వరరావు అన్నారు. ఉండిలో రాష్ట్ర నాయకులు చిప్పాడ చంద్రశేఖర్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో గూడూరు వెంకటేశ్వరరావు మాట్లాడారు. బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చి 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఏ పార్టీకైనా తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బిసి కులాలకు 56 కార్పొరేషన్లను ఏర్పాటుచేసి వాటికి నిధులు కేటాయించకపోవడంతో వాటి ఉపయోగం లేకుండా పోయిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 34 శాతంగా ఉన్న రిజర్వేషన్లను 26 శాతానికి కుదించడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిల ప్రాధాన్యత తగ్గిందన్నారు. బిసిలకు 26 శాతం నుంచి 50 శాతం రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బిసిల కులాల వారీగా చేసిన కులగణన బహిర్గతం చేయాలని వెంకటేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కె.సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కండిబోయిన సుబ్రహ్మణ్యం, నరసాపురం ఇన్‌ఛార్జి మల్లాడి వెంకటేశ్వర్లు, పాలకోడేరు మండలం అధ్యక్షులు దొమ్మేటి వేణుగోపాలరావు, అత్తిలి మండల అధ్యక్షులు పోలవరపు వెంకట సత్యనారాయణ, ఆకివీడు మండల నాయకులు పట్నాల శేషగిరిరావు పాల్గొన్నారు.

'ప్రజల భవిష్యత్తుకే యువగళం పాదయాత్ర'

పాలకోడేరు : రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసమే టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేస్తున్నారని ఉండి ఎంఎల్ఎ మంతెన రామరాజు అన్నారు. యువగళం పాదయాత్ర రెండు వేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో విస్సాకోడేరు నుంచి పెన్నాడ ఎఫ్‌సిఐ గోడౌన్ వరకు యువగాలం పాదయాత్రకు మద్దతుగా బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి ప్రజలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. మట్టి, మద్యం, గంజాయి మాఫియాలతో వైసిపి నేతలు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు దెందుకూరి ఠాగూర్ కోటేశ్వరరాజు, మాజీ ఎంపిపిలు పాలా వెంకట చలపతి, వీరవల్లి వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

మహిళలు అవకాశాలను అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి - ఆకివీడు

ప్రతి మహిళా తన జీవితంలో తనకు ఎదురైన సవాళ్లను తమకు అనుకూలంగా మార్చుకుని అవకాశాలను అందిపుచ్చుకోవాలని మహిళా సాధికారత విభాగం రాష్ట్ర సభ్యురాలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ జె.శ్యామలాదేవి అన్నారు. మండలంలోని దుంపగడప వివి.గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం మహిళా సాధికారితా విభాగం మహిళా హక్కుల సాధనకు గల అవకాశాలు అంశంపై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుజాత అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా జె.శ్యామలాదేవి మాట్లాడుతూ మంచి విషయాలను విద్యార్థినులు తల్లిదండ్రులు, సమాజం, గురువులు, స్నేహితుల నుంచి తెలుసుకోవాలన్నారు. ఈ విధానంలో ఉన్నత స్థితికి చేరవచ్చన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలు ఏ పరిస్థితులనైనా సానుకూలంగా స్వీకరించినప్పుడు వారు లక్ష్యాన్ని చేరుకోగలరని వివరించారు. అనంతరం శ్యామలాదేవిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుజాత, అభివృద్ధి కమిటీ కార్యదర్శి నంబూరి వెంకటరామరాజు (తాడినాడ బాబు) కళాశాల మహిళా లెక్చరర్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సిహెచ్..హరనాథ్, మహిళా విభాగం కన్వీనర్ డాక్టర్ ఎ.ఇందిర, చరిత్ర అధ్యాపకురాలు ఎస్.జ్యోతి, వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు పి.సాయిసుప్రజ, సిహెచ్.భార్గవి, కంప్యూటర్ అధ్యాపకులు జి.పావని పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జె.శ్యామలాదేవి

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - పెనుగొండ

విద్యార్థులు చెబు వ్యసనాలకు, సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని డిఎంహెచ్‌పి సైకాలజిస్ట్ శ్రీనివాసరావు అన్నారు. జాతీయ మానసిక ఆరోగ్యం కార్యక్రమంలో భాగంగా మండలంలోని సిద్ధాంతం గ్రామంలో జెడ్‌పిహెచ్ స్కూలును ఆయన బుధవారం సందరించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు మానసిక ఒత్తిడిని ఏ విధంగా అధిగమించాలో వివరించారు. ఏదైనా మానసిక వ్యాధి ఉంటే 14416కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ బి.పావని, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

'ఫ్యామిలీ డాక్టర్' సేవలు వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య పరిధిలోని కాపవరం గ్రామంలో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మహేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ క్యాంపులో గర్భిణులకు, బాలింతలకు, బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు, ఆరోగ్యశ్రీ ద్వారా శస్త్రచికిత్సలు చేయించుకున్న వారికి అందుతున్న సేవలపై డాక్టర్ ప్రతాప్‌కుమార్‌ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ మహేశ్వరరావు మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా అవసరమైనవారికి 105 రకాలు మందులు ఇస్తూ 14 రకాల పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. ఈ వైద్యసేవలను ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని డాక్టర్ మహేశ్వరరావు తెలిపారు. అనంతరం చింతపర్రు గ్రామంలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అడ్డాల ప్రతాప్ కుమార్, ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు, ఆప్తాల్మిక్ అధికారి ఎంఆర్‌కె.రాజు, పిహెచ్‌ఎన్ పి.ఎలిజిబెత్, సూపర్‌వైజర్ ఎస్‌కె.అమలేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ మహీధర్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ తారక్, ఎంఎల్‌హెచ్‌పిలు యువతేజ, శ్రావణి, ఎఎన్ఎంలు అనిత, సుజ్ఞానమణి, డిఇఒ సురేష్, సుందర్ సింగ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కాళ్ల : వర్షాకాలం దృష్ట్యా ప్రతిఒక్కరూ స్వచ్ఛమైన నీటిని తాగాలని వైద్యాధికారి ఎస్.సునీల్ అన్నారు. మండలంలోని దొడ్డనపూడి గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సునీల్ మాట్లాడుతూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని, పరిసరాల పరిశుభ్రతతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని ప్రజలకు సూచించారు. పిహెచ్‌సి, 104 వైద్య సిబ్బందితో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. షుగర్, బిపి, జనరల్ వంద మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఒ విజయవతి, హెచ్‌వి.పరంజ్యోతి, ఎఎన్ఎంలు సరోజినీ, పిఎన్ శ్రీదుర్గ, ఎంఎల్‌హెచ్‌పి శిరీష, 104 సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల సాకారానికి కృషి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసిన కృషి సత్ఫలితాలను ఇస్తుందని ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పేదల గృహ నిర్మాణాల్లో రాష్ట్రంలోనే ప్రస్తుతం తొమ్మిదో స్థానంలో ముందంజలో ఉన్నామని, రానున్న రెండు మూడు నెలల్లో మొద టి స్థానానికి చేరుకునే దిశగా పనిచేస్తున్నామని చెప్పారు. ఈ మేరకు స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడారు. విస్సాకో డేరు లే అవుట్‌కు సంబంధించి 3,434 మందికి ఇళ్ల పట్టాలను అందించినట్లు చెప్పారు. ప్రస్తుతం రెండు వేల గృహ నిర్మాణాలు ప్రారంభం కాగా, కొన్ని గృహాలకు సంబంధించి స్లాబ్‌లు కూడా పూర్తయ్యాయని తెలిపారు. మిగిలినవారు కూడా త్వరితగతిన గృహ నిర్మాణాలను ప్రారంభించి సొంతింటి కలను నిజం చేసుకోవాలన్నారు. ఈ జగనన్న లే అవుట్‌కు సంబంధించి విద్యుత్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశామన్నారు. రూ.2.50 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. కాలనీ వాసులకు పూర్తిస్థాయిలో విద్యుత్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసేం దుకు 62 ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జగనన్న కాలనీలకు అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని, లబ్ధిదారులు ముందుకు వచ్చి గృహ నిర్మాణాలు చేసుకోవాలన్నారు. భీమవరం నియోజకవర్గంలో దాదాపుగా 15 వేల మందికి పైగానే ఇళ్ల స్థలాలను మంజూరు చేసి పట్టాలిచ్చి నట్లు చెప్పారు.

రహదారి నిర్మించరూ..!

ప్రజాశక్తి - పెనుమంట్ర

గోతులతో అధ్వానంగా ఉన్న పొలమూరు రహదారిని నిర్మించాలని ప్రజలు, వాహనదారులు ముక్తకంఠంతో కోరుతున్నారు. వారం రోజుల్లో రహదారి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఆర్‌అండ్‌బి ఎఇ యశ్వంత్ గతంలో చెప్పిన మాటలు నీటి మీద రాతలుగానే మిగిలిపోయాయని వాహదారు లు విమర్శిస్తున్నారు. అధికారుల తీరుపై ప్రజలు, వాహన దారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 15 తేదీన పొలమూరులో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించాల్సి ఉంది. ఆ కార్యక్రమంలో రహదారి విస్తరణ, డ్రెయినేజీ వ్యవస్థ ఇలా స్థానికంగా పలు సమస్యల గురించి తీవ్రంగా చర్చంచే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. రహదారి విషయంపై కార్యక్రమంలో స్థానికుల నుంచి వ్యతిరేకత రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారని పలువురు చెబుతున్నారు.

గుంతలతో అధ్వానంగా ఉన్న రహదారి

ప్రకృతి విపత్తుల సమయంలో అప్రమత్తత అవసరం

మొగల్తూరు : మండలంలోని పేరుపాలెం బీచ్‌లో బుధవారం ఎన్‌డిఆర్‌ఎఫ్ పదో బెటాలియన్ అధికార బృందం ప్రకృతి విపత్తుల సమయంలో నష్టనివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్ఐ వింటూకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సు నిర్వహించారు. తుపాన్లు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో ప్రజల ఆస్తి, ప్రాణ నష్ట నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వరదల సమయంలో అందుబాటులో ఉన్న కొబ్బరికాయలు, ఖాళీ రేకు డబ్బాలు, ప్లాస్టిక్ డబ్బాలు వంటి వాటిని ఏ విధంగా వినియోగించుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శిరీష, విఆంఒలు ఎన్.వెంకన్నబాబు, కావ్య, నిరంజన్ కుమార్ పాల్గొన్నారు.

పాలకోడేరు పిహెచ్‌సికి మూడు అవార్డులు

ప్రజాశక్తి - పాలకోడేరు

పాలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మూడు అవార్డులు లభించాయి. పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సిహెచ్‌వి.రంగమనాయుడుకు, ఎఎన్ఎం సామ్రాజ్యంకు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న వ్యక్తిని ప్రోత్సహించే విధంగా మరో అవార్డును కలెక్టర్ ప్రశాంతి అందించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి వైద్యాధికారి రంగమనాయుడు మాట్లాడుతూ అవార్డుతో పాటు నగదు బహుమతులు కూడా అందించారన్నారు. డిఎంహెచ్‌ఒ మహేశ్వరరావును, డాక్టర్ రంగమనాయుడును, ఎఎన్ఎం సామ్రాజ్యంను కలెక్టర్ అభినందించారు. అవార్డు అందుకున్నవారిని పిహెచ్‌సి వైద్యులు స్వర్ణ నిరంజని, సీత, లక్ష్మి, సుజనా, సిహెచ్‌ఒ సత్యనారాయణ, పిహెచ్‌ఎన్ కుమారి అభినందించారు.

రంగమనాయుడకు అవార్డు అందిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

టిడిపి బస్సు యాత్ర జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఈ నెల 15వ తేదీన నరసాపురం నియోజకవర్గం నుంచి ప్రారంభం కానున్న భవిష్యత్తుకు గ్యారంటీ బస్సు యాత్ర ఆచంట, పాలకొల్లు, భీమవరం నియోజకవర్గాల మీదుగా 19వ తేదీన తాడేపల్లిగూడెంలో ముగియనుందని, ఈ బస్సు యాత్రను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి పిలుపునిచ్చారు. నరసాపురం పార్లమెంట్ ముఖ్య నాయకుల సమావేశం భీమవరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో బుధవారం తోట సీతారామలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చిన టిడిపి సిద్ధంగా ఉందన్నారు. ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ వైసిపి నకిలీ రత్నాలతో మోసపోయిన ప్రజానీకం, రైతులు, విద్యార్థులు, గృహణిలు ఎక్కువ శాతం మంది రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్రలో పాల్గొంటున్నారన్నారు. ఉండి ఎంఎల్ఎ మంతెన రామరాజు మాట్లాడుతూ ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉన్నా అమ్మఒడి అందిస్తామని ఎన్నికల ముందు సిఎం జగన్ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక మాట మార్చి మడం తిప్పారన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు తల్లికి వందనం ద్వారా ఎంతమంది పిల్లలు ఉన్నా ప్రతి ఒక్కరికి ఏడాదికి రూ.15 వేలు ఆర్థిక సహాయం అందించనున్నారని చెప్పారు. ఈ సమావేశంలో నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామాంజనేయరాజు, తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి వలవల మల్లికార్జునరావు బాబ్జి పాల్గొన్నారు.

మొగల్తూరు : టిడిపి విజయానికి మహిళలు అండగా ఉండాలని తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ సిరిగినీడి రాజ్యలక్ష్మి అన్నారు. బుధవారం మొగల్తూరులోని మహిళలతో ఆమె మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో టిడిపి విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ నెల 15న నరసాపురం నుంచి మొగల్తూరుకు భవిష్యత్తుకు గ్యారంటీ బస్సు యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ మేనిఫెస్టోను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నరసాపురం నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు తిరుమాని శశిదేవి, నరసాపురం మండలం మహిళా అధ్యక్షురాలు సావిత్రి, పట్టణ మహిళా కార్యదర్శి షేక్ యూసఫ్ బేగం, మహిళా కమిటీ సభ్యులు బోరా చిన్నాయమ్మ, బస్వాని నాగమణి పాల్గొన్నారు.

17న పాలకొల్లులో..

పాలకొల్లు : ఈ నెల 17వ తేదీన పాలకొల్లులో జరగనున్న భవిష్యత్తుకు గ్యారంటీ బస్సు యాత్ర కార్యక్రమంపై బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరారు. సమన్వయ సభ్యులు, ముఖ్య నేతలు ప్రచారంలో ముఖ్య భూమిక నిర్వహించాలని ఆయన కోరారు.

CHANGE OF NAME

I ADDAGALLA JE JE LAKSHMI W/O. ADDAGALLA SRI VENKATESWARA BABU, D.NO. 1-121/1, MUTYALAMMA TEMPLE STREET, SEETHARAMAPURAM POST, NARASAPURAM MANDAL, W.G.DT. A.P. HAVE CHANGED MY NAME FROM ADDAGALLA JEY JEY LAKSHMI (OLD NAME) TO ADDAGALLA JE JE LAKSHMI (NEW NAME) HENCE AFTER ALL MY DOCUMENTS AND CORRESPONDENCE WILL BE CONTINUE WITH MY NEW NAME ADDAGALLA JE JE LAKSHMI.

దస్తావేజులు పోయినవి

మా క్లయింటు అయిన గుర్రం శివకుమార్, s/o. వెంకటేశ్వరరావు, మాదేపల్లి గ్రామం, ఏలూరు మండలం, ఏలూరు జిల్లా వారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం, బొద్దనపల్లి గ్రామ పంచాయితీ, బొద్దనపల్లి గ్రామంలోని ఆర్.యస్.నెం. 99/3ఎ2ఎ రు దాఖలా య.0-19ట్లు భూమి మా క్లయింటు పేర ఏలూరు ఆర్.వో.లో 1వ పుస్తకం, దస్తావేజు నెం. 8137/2017 రుగా రిజిష్టరు కాబడినది. సదరు నెం. 8137/2017రు గల ఒరిజినల్ క్రయ దస్తావేజు నా క్లయింటు వారి ఇంటివద్ద నుండి ఏలూరు వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. సదరు ఒరిజినల్ క్రయ దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కి తెలియపర్చగలరు. Tigiripalli Subbarao, Advocate, Eluru, Cell : 94400 20815

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, AT BHIMAVARAM
O.S. No. 72/2022

Between
Ista Durga ... Plaintiff
Vs
Chinnimilli Ademma @ 8 others ... Defendants

పై నెంబరు గల డిక్లరేషన్ దావాను వాది గారు శ్రీ కోర్టువరి ఎదుట దాఖలు పరిచారు. సదరు దావా నందు గల మొదటి ప్రతివాదియైన చిన్నిమిల్లి ఆదెమ్మ భర్త (లేటు) కాంతారావు, డోర్ నెం. 26-5-24, కుమ్మర్లవీధి, భీమవరం, భీమవరం మండలం, పశ్చిమగోదావరి జిల్లా వారు శ్రీ కోర్టువారి దావా సమన్లు అందుకొనక జాప్యం చేయుచున్నారు.

సదరు మొదటి ప్రతివాదియైన చిన్నిమిల్లి ఆదెమ్మగారి హాజరు నిమిత్తం శ్రీకోర్టువారు 28-7-2023వ తేదీకి వాయిదా వేసినారు. కావున మొదటి ప్రతివాది తేది 28-7-2023 ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా కానీ హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల శ్రీ కోర్టువారు మొదటి ప్రతివాది పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో ప్రకటించటమైనది.)
వాయిదాతేది: 28-7-2023
ఇట్లు
ఎం.వి.రామారావు,
న్యాయవాది, విజయవాడ.
సెల్ : 8790735355

నోటీసు
మహారాజశ్రీ 12వ అదనపు జిల్లా కోర్టు, విజయవాడ
ఓ.యస్. నెం. 125/2022

కె.ప్రవీణాచౌదరి ... వాది
మరియు
వేగుంట హనుచంద్ర మరియు ఇద్దరు ... ప్రతివాదులు

పైన తెలిపిన దావాలో ప్రతివాదులు అయిన 1) వేగుంట హనుచంద్ర తండ్రి : వెంకటేశ్వరరావు (ప్రస్తుతం అమెరికా), పర్మినెంట్ అడ్రస్ : డోర్ నెం. 7-90, వేణుగోపాలస్వామి గుడి వద్ద, వట్లూరు, పెదపాడు మండలం, ఏలూరుజిల్లా. ఇ-మెయిల్ : hanu7373@yahoo.com
2) వేగుంట శ్రీచంద్ర తండ్రి : వెంకటేశ్వరరావు (ప్రస్తుతం అమెరికా), పర్మినెంట్ అడ్రస్ : డోర్ నెం. 7-90, వేణుగోపాలస్వామి గుడి వద్ద, వట్లూరు, పెదపాడు మండలం, ఏలూరుజిల్లా. ఇ-మెయిల్ : srichandra33@outlook.com
3) వేగుంట ఉమాచౌదరి, భర్త : వెంకటేశ్వరరావు, డోర్ నెం. 7-90, వేణుగోపాలస్వామి గుడి వద్ద, వట్లూరు, పెదపాడు మండలం, ఏలూరుజిల్లా.

వీరియొక్క హాజరు నిమిత్తం కోర్టువారు కేసును ది. 25-7-2023 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున సదరు ప్రతివాదులు సదరు తేదీన ఉదయం 10-30 గం.లకు సదరు కోర్టులో హాజరయి వారి యొక్క వాదనలు వినిపించుకోగలరు. అలా కోర్టుకు రాని యెడల సదరు కేసులో తెలుపునది ఏమియు లేదని భావించి వారియొక్క పరోక్షంలో కేసును విచారించి తీర్పు చెప్పగలరని తెలియజేయటమైనది.

కోర్టువారి అనుమతితో ఇవ్వబడిన ప్రకటన
వాయిదాతేది: 25-7-2023
ఇట్లు
ఆలూరి సుధాకరరావు,
అడ్వకేట్,
సెల్ : 9392133535

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, పాలకొల్లు
O.S. No. 220/2021

Between:
యాండ్ర కృష్ణ -వాది
Vs
బండి సత్యన్నారాయణ -ప్రతివాది
బండి సత్యన్నారాయణ, S/o. సుబ్బారావు, చర్చి వద్ద, పెదమామిడిపల్లి, పాలకొల్లు మండలం, ప॥గో॥జిల్లా.

పై నెంబరు గ్రంధంలో ప్రతివాదికి అనేక పర్యాయములు శ్రీ కోర్టు వారి ద్వారా మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా దావా సమన్లు జారీ చేసిన ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోనందున శ్రీ కోర్టు వారు ప్రతివాదికి ఈ పత్రికాముఖంగా సమన్లు జారీ ఉత్తర్వులు యిచ్చియున్నారు. కావున ప్రతివాది **ది. 01-08-2023న ఉదయం 10.30 ని॥లు** లగాయితు శ్రీ కోర్టు వారి ఎదుట ప్రత్యక్షంగా గాని, లేదా న్యాయవాది ద్వారా గాని హాజరు అయి తమ ఆక్షేపణలు తెలియచేయవలసినది. లేని ఎడల సదరు గ్రంధం మీ పరోక్షమున తీర్మానించబడును అని తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఆదేశానుసారం)
బొంతు నాగభూషణరావు (గాంధీ)
పాలకొల్లు **బొంతు ప్రతిభ,** అడ్వకేట్స్
12-7-23 పాలకొల్లు, సెల్: 9849592095

దస్తావేజులు పోయినవి

ఏలూరు జిల్లా, ముసునూరు మండలం, సూరేపల్లి గ్రామానికి చెందిన కంకట నాగభూషణం, S/o. చంద్రయ్యకు చెందిన భూమి ఒరిజినల్ రిజిస్ట్రేషన్ దస్తావేజులు ది. 19-5-2023వ తేదీన నూజివీడు నుండి ముసునూరు బస్సులో వెళుతూ వుండగా మార్గ మధ్యలో పోయినవి. ఈ దస్తావేజులలో R.S. No. 128/6 లో 1 ఎకరం భూమి కలగి యున్నవి. ఈ ఒరిజినల్ దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

కంకట నాగభూషణం
S/o. చంద్రయ్య, సూరేపల్లి గ్రామం
సెల్: 9493614490

In the Court of the Principal District Judge, Eluru
M.V.O.P. No. 124/2021

Between:
Yannamsetti Suryarao ...*Petitioner*
AND
Bellapu Mani Prasad ...*Respondent*

R-1. Bellapu Mani Prasad, S/o. Satyam, Driver of Lorry No. AP 37 T 2663, AP Transco, Sub-Station, Chinthalapudi, W.G.Dist.,

పై నంబరు అప్పీలులో రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు ఎన్నిసార్లు పంపినా మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేస్తున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు వాదన నిమిత్తం **ది. 04-8-2023వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

బి.వి.కృష్ణారెడ్డి, అడ్వకేట్
ఏలూరు, సెల్:9848689999

మహారాజశ్రీ 1వ అదనపు జిల్లా జడ్జి, ప॥గో॥జిల్లా, ఏలూరు
F.D.I.A. No. 945/2019
O.S. No. 76/2009

Between:
పాలిశెట్టి వెంకటరావు -పిటీషనరు/వాది
మరియు
బంటు బాబురావు వగయిరాలు
-రెస్పాండెంట్లు/ ప్రతివాదులు

పిటీషనరు/వాది దాఖలు చేసిన పబ్లికేషన్

పై నంబరు గల పిటీషన్‌లో 5వ రెస్పాండెంటు అయిన అల్లు చంద్రప్రియ, W/o. చంద్రశేఖర్, C/o. అల్లు సాంబశివరావు, గుండుగొలను, భీమడోలు మండలం, ఏలూరు జిల్లా, ప్రస్తుతం B-211 (2nd Floor), పటేల్స్ గ్రీన్ ఫ్రంట్, మెహర్ రోడ్, యప్రాల్, సికిందరాబాద్ - 500087, తెలంగాణా రాష్ట్రం అను వారికి పై కోర్టులో **ది. 25-7-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరయి తమ ఆక్షేపణలు తెలియపర్చుకొన వచ్చును. లేని ఎడల సదరు పిటీషన్ తమ పరోక్షమున విచారణ చేయుదురని ఇందు మూలముగా తెలియపర్చుకొనవచ్చును.

ఆవుల జగన్మోహనరావు
పుప్పాల రామకృష్ణ, అడ్వకేట్స్
ఏలూరు శ్రీరామనివాస్, అశోక్‌నగర్
ది.09-7-2023 ఏలూరు, ఏలూరు జిల్లా

In the Court of the Ist Additional District Judge, Eluru
M.V.O.P. No. 294/2021

Between:
Vanjarapu Siva Sankar ...*Petitioner*
AND
Nalla Prabhakar ...*Respondent*

1. Nalla Prabhakar, S/o. Ganesh, Driver of the Lorry No. AP-16-TX-7289, R/o. 3C-17-10/1, Western Street, Eluru, W.G.Dt.,
2. Janyavula Sudhakar, S/o. Chalapathi Rao, Owner of the Lorry No. AP-16-TX-7289, R/o. 3C-17-10/1, Padamara Street, Eluru, West Godavari District.

పై నంబరు అప్పీలులో రెస్పాండెంటు 1 మరియు 2 అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు ఎన్నిసార్లు పంపినా మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేస్తున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు వాదన నిమిత్తం **ది. 10-8-2023వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

బి.వి.కృష్ణారెడ్డి, అడ్వకేట్
ఏలూరు, సెల్:9848689999

మహారాజశ్రీ జంగారెడ్డిగూడెం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 95/2022

1. శ్రీమతి యండపల్లి అరుణ -వాది
Vs
1. శ్రీ శానం విజయ గణేష్ -ప్రతివాది

వాది పై నంబరు దావా బాకీ రాబట్టుకొనుటకు, ప్రతివాదిపై దాఖలు చేయటమైనది. ప్రతివాది పై నెంబరు దావా ఎన్ని పర్యాయములు కోర్టు వారి ద్వారా మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా నోటీసులు పంపుతున్నప్పటికి అందలి విషయములు తెలుసుకుని ఏదో కారణం చెప్పి కావాలని నోటీసులు తీసుకొనకుండా బుద్ధిపూర్వకముగా కాలయాపన చేయుచున్నారు. కనుక శ్రీ కోర్టు వారు ప్రతివాది పై అమలు జరగవలసిన నోటీసులు పేపరు ప్రకటనల ద్వారా తెలియచేయుటకు వాదికి అనుమతి జారీ చేసినారు. కనుక ప్రతివాది, పై నంబరు O.S. No. 95/2022 దావాలో వ్యక్తిగతంగా గాని, న్యాయవాది ద్వారా గాని **ది. 21-08-2023వ సంవత్సరం తేదీన ఉదయం 10.30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట హాజరై అభ్యంతరములు ఏమైనా వున్న ఎడల తెలియచేయవలెనని, లేని ఎడల ప్రతివాదిపై పరోక్షముగా తదుపరి చర్యలు శ్రీ కోర్టు వారు జరిపించవలసి ఉండునని ఇందుమూలముగా ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయటమైనది.

By Order dt: 06-07-2023
నిమ్మగడ్డ పుల్లారావు, న్యాయవాది
కొవ్వూరు, సెల్: 7997945148